# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 14. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 16. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 18. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 21. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 22. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 23. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 24. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 25. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 26. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 29. | రమణీయం | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 31. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 32. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 33. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 34. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 36. | శీలమా అది ఏమి? | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 37. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 38. | శంఖారావం | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 39. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 41. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 42. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 43. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 45. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | శ్రీసుభా కథలు | శ్రీసుభా | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 47. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 48. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 49. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 50. | యవనిక | వై.యస్.లత కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. V.P.P. పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

సంపుటి : 9
సంచిక : 7
అక్టోబర్ : 2009

# రచన ఇంటింటిపత్రిక

203

పేజీలు : 100
వెల : రూ.25/-

ముఖచిత్రం : కొడవటిగంటి కుటుంబరావు చిత్రకారుడు : చంద్ర



చిరునామా : 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net



సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : నాన్నతో జీవితం - కొడవటిగంటి రామచంద్రరావు 20

## కథలు

హైదరాబాధ! - బోడపాటి రమేష్ 7
కథాపీఠం కథ :: మాంద్యం - వివిన మూర్తి 11
కథాప్రహేళిక కథ :: రాముడొచ్చాడు - దువ్వూరి సూర్య సుబ్రహ్మణ్య శ్రీనివాస్ 24
వ్యక్తిత్వం - కండ్లకుంట శరత్‌చంద్ర 33
అడుగు జాడలు - 'సుశీల' 39
స్వీకారం - అరుణ నిష్టల 45
మౌనశంఖం - ఎమ్మెస్వీ గంగరాజు 50
మార్మొసెట్ - మౌనప్రవాస్ 54
ఏ నాటికి - ఏ తీరున - డి, విద్యేశ్వరి 59
నీడలు - విహారి 67
మురికి వాడలూ! - కుక్క బ్రతుకులూ!! - పాలెపు బుచ్చిరాజు 73
ఘోస్ట్ రైటర్ - పెద్దాడ వెంకటేశ్వర్లు 74
కథాపీఠం కథ :: తమసోమా జ్యోతిర్గమయ - లత కందికొండ 79

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ - 203 నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
సాహితీ వైద్యం - వసుంధర 82
రచనాసమీక్ష - పి.వి.ఆర్. 90

## సీరియల్ రచనలు

రాధాకళ్యాణం - అల్లాడ స్నేహలత 63
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 92

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు


**వచ్చే సంచికలో కథకులు.....**

'సి సి' : ఎ.పుష్పాంజలి : శ్రీవిరించి : మూలా రవికుమార్ : వారణాసి నాగలక్ష్మి తదితరులు


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041

***సంపాదకుడు***

వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



సుప్రసిద్ధ కథకుడు, విమర్శకుడు, వ్యాసకర్త, 'చందమామ'కు రసపుష్టిని ఒనగూర్చి సాహితీప్రియులందరిచేతా మూర్తీభవించిన సాహితీమూర్తి అని వేనోళ్ల కొనియాడబడ్డ శ్రీ కొడవటిగంటి కుటుంవరావుగారి శతజయంత్యుత్సవాల ముగింపు సందర్భంగా ఈ కథల విశేష సంచికను వారి దివ్యస్మృతికి అంకితం చేస్తున్నాం!

శాయి

**203**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## ఉత్తర రచన



I enjoyed reading 'yellapragada' story. Kavana Sarma gaariki prathyekamaina abhivandanalu. Great work!.

- Chodavarapu Sarada (Athelstone - Australia)

ఇప్పుడు ప్రొఫ్. కవనశర్మగారు వ్రాసిన, 'రచన' ప్రచురిస్తున్నా డా. యల్లాప్రగడ సుబ్బరావుగారి పేరు నేను ఎప్పుడో ఎనిమిదోవ తరగతి (1970)లో లెఖ్ఖల్లో 8% వచ్చిననాడు విన్నాను.

మాపెద్ద అత్తయ్య (అయ్యగారి నాంచారమ్మ) నేను బాగా చదవాలని, ఎలా చదవాలో చెప్పడానికి ఉదాహరణగా శ్రీ యల్లాప్రగడ సుబ్బారావులా చదివి విదేశాలు వెళ్లాలని గట్టిగా చెప్పింది. ఆవిడకి అమెరికా ఎక్కడుందో తెలుసు. నాకు తెలీదు. ఆవి చెప్పిన మాటలు నేటికీ నా చెవుల్లో వినబడుతూనే ఉంటాయి. అంత గట్టిగా, గాఢంగా చెప్పింది.

ఆతరవాత ఇంటర్‌మీడియెట్‌లో ఫిస్కి సుబ్బారావు పరీక్ష కెమిస్ట్రీలో చేస్తున్నపుడు విన్నాను. అది మరో టెస్టు - అంతే!

నేను అమెరికా వెళ్లిన తరవాత లెడర్‌లీ మందుల కంపెనీ వాళ్లు డా. యల్లాప్రగడ సుబ్బారావుగారి పేరు వాళ్ల గ్రంధాలయానికి పెట్టారనీ, ఆయన సేవలను ఇంకా గుర్తుంచుకున్నారనీ తెలిసినపుడు మా పెద్దఅత్త చెప్పిన మాటల తాలూకా అర్థం కొద్దిగా బోధపడింది. శ్రీ కవన శర్మగారి నవల చదివిన తరవాత ముప్పయ్ తొమ్మిదే ళ్లుగా నా చెవులలో రింగుమంటున్న మా పెద్దఅత్త మాటలు పూర్తిగా అర్థం అయ్యాయి. కృతజ్ఞతలు!

*- కలశపూడి శ్రీనివాసరావు*

*(అమెరికా - కేంప్ : జిఖణియా, కచ్, గుజరాత్)*




**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్ధన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన) - నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. సెప్టెంబర్, 2009 'రచన'లో ప్రచురింపబడిన -* **మశకోపాఖ్యానం : తాతిరాజు శ్రీజ్యోత్స్న ; మనసా - వాచా : యోగానంద్** *- కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* *- సంపాదకుడు*

# హైదరాబాధ!

## బోడపాటి రమేష్

**వా**కిట్లో కారు ఆగిన శబ్దమయింది.

"ఏమోయ్ పెళ్ళివారొచ్చేశారు" - ఇంటిపెద్ద హడావుడి పడిపోతున్నాడు.

ఆ దగ్గర్లోనే కూర్చున్న మామ్మగారు లేచి నిలుచుంది.

కళ్ళల్లో శుక్లాలకు ఆపరేషన్ చేయించుకోవాలని ఆవిడ తన కొడుకయిన ఇంటిపెద్దతో మొరపెట్టుకుంటోంది.

'అమ్మాయి పెళ్ళవనీ' అంటూ దాటేస్తాడాయన.

అందువల్ల కనీకనబడని కంటిచూపుతో ఇంట్లోకి వస్తున్న పెళ్ళికొడుకుని భక్త శబరిలా చూసిందావిడ.

"కాళ్ళు కడుక్కోండి" – నీళ్ళిచ్చింది ఇంటి కోడలు.

పెళ్ళికొడుకుతో పాటు అందరూ కాళ్ళు కడుక్కున్నారు.

చిన్నప్పట్నుంచీ కథలు చదివే అలవాటున్న మామ్మగారు పెళ్ళికొడుకు కాళ్ళు కడుక్కునే వైనాన్ని గమనించింది.

పెళ్ళికొడుకు కాళ్ళ మీద నీళ్ళు కుమ్మరించేసుకున్నాడు. నాలుగైదు చెంబులు నీళ్ళు అవజేసి కానీ ఇవతలికి రాలేదు.

మామ్మగారికి పెళ్ళికొడుకు నచ్చలేదు(?) – దుబారా మనిషని తీర్మానించేసి ఆ విషయాన్ని మనవరాలికి చేరవేసింది.

పెళ్ళిచూపులు జరిగిపోయాయి. పెళ్ళి కొడుకుది కోస్తా జిల్లాలో ఉద్యోగం.

అబ్బాయి పరవాలేదనుకుంది పెళ్ళికూతురు. కాని మామ్మ చెప్పిన సంగతి?!

ఏ విషయమూ తర్వాత చెపుతామని పెళ్ళివారు వెళ్ళిపోయారు.

◆ ◆ ◆

ఈసారి ఇంకొక పెళ్ళి సంబంధం వాళ్ళు ఆటోలో వచ్చారు.

మర్యాదలు మామూలే!

పెళ్ళికొడుకు కాళ్ళు కడుక్కున్నాడు. ఒక చెంబు నీళ్ళు కూడా అవలేదు. పైపెచ్చు మిగిలిపోయాయి.

మామ్మగారి కళ్లు మెరిసిపోయాయి - శుక్లాలున్నా.

పరుగు పరుగున మనవరాలి దగ్గరకు వెళ్లి, "అబ్బాయి పొదుపరమ్మ. ఈ సంబంధం కుదిరితే నువ్వు చాలా అదృష్టవంతురాలి" వంది.

అమ్మాయి తల్లిదండ్రులు ఈ సంబంధం కుదిరితే బాగుండుననుకున్నారు. ఎటువంటి బాదరా బందీలు లేవు అబ్బాయికి. పైగా హైదరాబాద్‌లో ఉద్యోగం.

◆ ◆ ◆

హైదరాబాద్ అబ్బాయికి అమ్మాయి నచ్చిందనే వార్త అందింది.

"నేను ముందు చెప్పలా! మనమ్మాయి అదృష్టవంతురాలని" - మామ్మగారు మురిసిపోయింది.

"నువ్వేమంటావు?" అన్నాడు ఇంటిపెద్ద.

"మీ ఇష్టం నాన్నగారూ!" అంటూ అమ్మాయి సిగ్గుపడి పారిపోవటం చూసి ఆనందంతో గుండెలు తడుముకుంటూ సంబరపడాలని ఆయన ఆశ - పాత సినిమాల్లో 'గుమ్మడి' లాగా.

కానీ..........

"ఈ సంబంధం వద్దు నాన్నా!"

అవాక్కయి పోయారందరూ.

"అదేంటమ్మా! నిక్షేపంలాంటి సంబంధం. పైగా హైదరాబాద్‌లో ఉద్యోగం" అన్నది ముందుగా తేరుకున్న పిల్ల తల్లి.

"అందుకనే వద్దంటున్నానమ్మా! చెంబుడు నీళ్ళతో కాళ్ళు కడుక్కోటానికి తటపటాయించే మగాడు పెళ్ళాన్నేం సరిగా చూసుకుంటాడు? అతని యావంతా నీళ్ల మీదే ఉంటుంది. డబ్బు నీళ్ళలాగా వాడేవాడయినా ఫరవాలేదు కాని నీళ్ళు డబ్బులాగా వాడేవాడు నాకొద్దు" అన్నది నిర్భయంగా పెళ్ళికూతురు.

ఇది కొత్త కథ!

మామ్మగారికి తెలియని కథ!

(నీ)నేటి కథ!

◆

# మాంద్యం · విలిన మూర్తి




*ధనతత్వంలో ఆర్థిక మాంద్యం!*
*మనస్తత్వంలో హార్దిక మాంద్యం!!*
***– వసుంధర***

“డాడీ నువ్వు వెంటనే ఆన్ లైన్ కి రా” – పద్మాకరం ఫోను.

మరో పది నిమిషాల తర్వాత మళ్ళీ చిన్నబాబే, అప్పారావు చెప్పేది వినకుం డానే ఆరంభించేసాడు.

“ఏంటి డాడీ లాప్‌టాప్ ఆన్ చేసి నెట్‌కి కనెక్టవటానికి ఇంత టైమా – నీకు టైం విలువ అస్సలు తెలీటంలేదు”

“అదికాదురా పద్మా!”

“మరేంటి... పేకాటా...నువ్వు డీల్ కొట్టడంకన్న ముఖ్యమైనదీ విషయం”

“ఒరే నాన్నా చెప్పేది వినరా...”

“వింటా...ముందు కనెక్టవు......” అంటూ పెట్టేసాడు.

మరో ఐదు నిమిషాలాగి ఫోను – “ఏంటయిందీ...”

“కరెంటు లేదబ్బాయీ...”

“లాప్‌టాప్లో చార్జీ లేదా...ఎన్మిది గంటలుండాలి...”

“మోడెమ్‌కి ఉండాలి గదోయ్....”

“అదేంటీ టాటా వాళ్ల డేటా కార్డు ఏమైందీ. కొన్నానన్నారు. కొంపదీసి కొనలేదా...కొనేసి పారేసారా...”

“అసలేమయిందంటే....”

“ఒక్కమాట చెప్పండి....కొనలేదు. బద్ధకించారు”

“అంటే....”

“మీకు బాధ్యత లేదు” – అంటూ ఫోను పెట్టేసాడు.

❖ ❖ ❖

భాగ్యనగరం కదా...పల్లెవాసుల కన్న నగరవాసుల భాగ్యం మెరుగు కదా! పదే పది నిమిషాలలో కరెంటు రానే వచ్చింది. అప్పారావు ఊపిరి పీల్చుకున్నాడు. నెట్టుకి కనెక్టయీసరికి స్కైప్ తెరుచుకుంది. సాధారణంగా పద్మాకరం ఆన్‌లైన్‌లోనే ఉంటాడు. ‘నువ్వు నన్ను పిలవవద్దు. నేను పిలిచినప్పుడు మాత్రం పలుకు...’ అని స్పష్టమైన నిర్దేశాలు లోగడే ఇచ్చాడు.

పెద్దబాబు ఎప్పుడూ ఫోనులోనే. అదీ వారానికి ఒకసారి. వాడికి అమ్మ పిచ్చి.

యూట్యూబులో పాటలు వింటు న్నాడు అప్పారావు, కొడుకు పిలుపు కోసం చూస్తూ.

పంచరంగుల్లో – *‘నన్హా మున్నా రాహీఁ హుఁ...దేశ్‌కా సిపాహీఁ హు’* పాట.

ఓమారు పద్మాకరం స్కూలు డే ఫంక్షన్‌కి ఆ పాటని ప్రదర్శిస్తున్నారు. ఆ బట్టలు కావాలని ఏడిచి ఏడిచి తన్నులు తిని పడుకున్నాడు. ఒళ్లో పెట్టుకుని కన్నీళ్లు పెట్టుకుంటున్నాడు.

“చ.... ఛ! ఏంటండది పిల్లలు గొంతెమ్మ కోరికలు కోరతారు. ఓపికున్నంత వరకూ తీరుస్తాం. వల్లకాకపోతే ఊరుకో బెడతాం. చిన్న పిల్లలు గదా – ఏడుస్తారు. ఓపిక నశించితే ఓ దెబ్బ వేస్తాం దానికే మీరిలాగ....” అంది సత్యవతి.

అప్పారావుకి పొర్లి పొర్లి ఏడవాలని పిస్తోంది.

“ఇదంటే మనం తూగలేని వ్యవహారం. తూగగలిగేవైనా ఎన్ని తీర్చగలిగాను చెప్పు. ఎప్పుడూ కుటుంబం కుటుంబం అంటూ యీ ముష్టి పోస్టుమాన్ ఉద్యోగంలో వచ్చే సాదే ముప్పాతిక జీతంలో చెల్లెళ్ల పెళ్లిళ్ల అప్పులు నాన్న జబ్బుల అప్పులు – నీకు చిన్నమెత్తు బంగారం చేయించానా? ఈ పసి వెధవలకి ఏం సరదాలు తీర్చాను చెప్పు” అంటుంటే సత్యవతి అనునయించింది.

ఆనాడూ ఈనాడూ పెట్టని కోట తను. ఉన్నంతలో సర్దుకుపోయే తత్వంతో పిల్లల చదువుల మీద శ్రద్ధ పెట్టారు. కలి సొచ్చింది. పెదబాబు జగన్నాథం నాలు గేళ్ల ఇంజనీరింగు చదువూ మూడు వేల రెండొందల జీతంతో పూర్తయింది.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

కొడవటిగంటి కుటుంబరావుగారి శతజయంత్యుత్సవాల ముగింపు సందర్భంగా......

# నాన్నతో జీవితం

**2009** వ సంవత్సరం అక్టోబరు 28న మా నాన్న శ్రీ కొడవటిగంటి కుటుంబరావుకు 100 ఏళ్లు నిండుతాయి.

ఆయన జీవితకాలంలో గొప్ప వాఙ్మయాన్ని సృష్టించాడు. అదొక మహా సాగరం. అందులో వందలాది వ్యాసాలు, కథలు, గల్పికలూ, విమర్శలూ ఉన్నాయి. ఆ మహాసాగరానికి విలువ కట్టటం నా వల్ల కాని పని. వ్యక్తిగతంగా మా బాంధవ్యాన్ని గురించిన జ్ఞాపకాలు రాయటానికి ప్రయత్నిస్తాను.

దాదాపు 150, 200 ఏళ్ల క్రితం మా పూర్వీకులు మహారాష్ట్ర దేశాన్నుంచి వచ్చారని మా నాన్న నాతో చెప్పాడు. వాళ్ల ఇంటి పేరు 'శ్రీధర్'. మహారాష్ట్రలో ఇప్పటికీ శ్రీధర్ ఇంటి పేరున్న వాళ్లున్నారు. పేష్వాల పాలన పతనమైనాక మహా రాష్ట్రలో అరాచకం ప్రబలింది. అంతకు ముందు చిన్న చిన్న సంస్థానాధీశులు (వాళ్లని సర్దార్లు అనేవాళ్లు) ప్రయివేటు సేనల్ని పెట్టుకునేవాళ్లు. పేష్వాల పాలన అంతరించాక ఆ సేనల్ని పోషించే తాహతు వాళ్ల దగ్గర లేక దేశమ్మీద వదిలారు. వాళ్లు జనాన్ని లూటీ చెయ్యటమూ, కొల్ల గొట్టటమూ ప్రారంభించారు. ఆ పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుకునేందుకు శ్రీధర్ కుటుంబం కృష్ణానది వెంబడి నడిచి

**ప్రత్యేక రచన**



ఎట్లాగో ప్రాణాలు కాపాడుకుని ఆంధ్ర దేశం చేరుకున్నారు. తెనాలి దగ్గర కుంచవరంలో స్థిరపడ్డారు. వాళ్లు వేద పండితులు. ఆ ఊరివాళ్లు శ్రీధర్ కుటుంబాన్ని ఆదరించి వారి కోసం ఊరి బయట కొంత స్థలం ఇచ్చి ఇళ్లు వేసి పెట్టారు. ఆ స్థలాన్ని *'శ్రీధరవారి పాలెం'* అనేవాళ్లుట. చిన్నతనంలో మా నాన్న ఆ చోటు చూసి వచ్చాడు. ఈ విషయాలన్నీ మా నాన్న నాతో పెద్దవాణ్ణి అయాక చెప్పాడు.

ఇట్లా కొంతకాలం గడిచినాక బందిపోటు వచ్చింది. దానికి భయపడి ఊరి బయట ఉన్న వాళ్లు కాస్తా ఊళ్లోకి వచ్చి పడ్డారు. కాలక్రమాన గ్రామస్థులతో కలిసిపోయారు. మా తాతయ్య శ్రీధర్ రామ చంద్రయ్యగారు కొడవటిగంటి వారికి పెంపుడు పోయాడు. దాంతో ఇంటిపేరు మారింది. మా రెండో అబ్బాయికి శ్రీధర్ అని పేరు పెడితే నాన్న సంతోషించాడు.

'మన పాత ఇంటిపేరు పునరుద్ధరించడం బాగుంది' అని నాకు రాశాడు.

నేను పుట్టేటప్పటికి మా నాన్నకు 23 సంవత్సరాలు. ఆయన 1909లో పుట్టాడు. నేను 1932లో పుట్టాను. 1929లో అమెరికాలో వచ్చిన ఆర్థిక సంక్షోభం ప్రపంచవ్యాప్తం అయింది. ఎవరి దగ్గరా డబ్బు లేదు. ఆస్తులు చౌకగా అమ్మేసుకున్నారు. మా కుటుంబం విషయంలో కూడా అదే జరిగింది. నన్ను *'డిప్రెషన్ బేబీ'* అనేవాడు మా నాన్న. అప్పటి మధ్య తరగతి కుటుంబాల పరిస్థితిని గద్దరోజుల నవలలో బాగా చిత్రించాడు. అది నీ సొంత కథా అని మా నాన్నను అడిగాను.

'నా సొంత కథ కాదు - నేనెరిగిన జీవితం. అన్ని సన్నివేశాలూ కల్పితం అయినప్పటికీ, వాటి వెనకాల ఉన్న వాస్తవికత నిజం' అన్నాడు.

మా నాన్న వివాహం మా అమ్మ పద్మావతితో 1924లో జరిగింది. అప్పుడు మా నాన్న 15 ఏళ్లవాడు. స్కూల్ ఫైనలు పూర్తిచేశాడు. మా అమ్మ వయస్సు 11 ఏళ్లు. *'చదువు'* నవలలో ఆయన సొంత అనుభవాలు కనిపిస్తాయి. ఆ నవల రెండు ప్రపంచ యుద్ధాల మధ్య జరిగిన ఆంధ్ర దేశపు సాంఘిక చరిత్ర అనిపిస్తుంది.

1926లో గుంటూరులో ఇంటరు

పూర్తిచేసి విజయనగరం మహారాజాస్ కాలేజీలో బి.ఏ.లో చేరాడు. అక్కడ గడిపిన రెండు సంవత్సరాలు ఆయన జీవితంలో చాలా ముఖ్యభాగం. ఎన్నో పాశ్చాత్య పుస్తకాలు చదివాడు. వాటి ప్రభావం ఆయన రచనా జీవితం మీద ఉంది. 1928లో కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్సీ. (ఫిజిక్స్)లో చేరాడు. కాని పరిస్థితుల ప్రభావం వల్ల ఆయన ఎం.ఎస్సీ. పరీక్షలు రాయలేదు. డిగ్రీ తీసుకోలేదు. తిరిగి వచ్చేసాడు. ఆ తర్వాత రకరకాల ఉద్యోగాలు చేశాడు. టీచర్‌గా కూడా పనిచేశాడు. కాశీలో జీవితం ఆయనకు చాలా నచ్చింది. చాలా సంవత్సరాలు తర్వాత గూడా కాశీ గురించి మాట్లాడుతూ ఉండేవాడు.



నేను బుద్ధి ఎరిగేటప్పటికి మా ఇంట్లో ఆయన రాసిన కథల పుస్తకాలు *'స్వగతం', 'కారుణ్యం', 'నీకేం కావాలి'* – వగైరా వుండేవి.

ఆయన రోజూ ప్రెస్‌కు వెళ్లివస్తూ వుండేవాడు. మా అమ్మ నాకు నీళ్లు పోసి, బట్టలు తొడిగి వీధి గుమ్మం మీద కూచోబెట్టేది. ఎవరైనా వచ్చి అడిగితే మా నాన్న ప్రెస్‌కు వెళ్లారని చెప్పమనేది. *'యువ'* మాస పత్రిక స్థాపించింది మా నాన్నే! అది 1937లో. దాని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ చాలా కాలం మా మామయ్యగారింట్లో ఉండేది. తర్వాత చక్రపాణిగారు తీసుకున్నారు.

చక్రపాణిగారికీ, మా నాన్నకీ నేను పుట్టక ముందునుంచే మంచి స్నేహం ఉంది. ఆయన బెంగాలీ కథల అనువాదాన్ని మా నాన్నకు చదవటానికిచ్చేవాడు. మా నాన్న గూడా ఆయన్ను ప్రోత్సహించాడు.

1939లో మా అమ్మకు జబ్బు చేసింది. ఆర్థిక కారణాలూ, జీవితంలో వత్తిడీ కారణాలయి ఉండవచ్చు. ఆవిడ ప్లూరెసీతో బాధపడేది. అయినా మా నాన్న అవసరాలూ, ఆయనకు ఏది ఇష్టమో చాలా జాగ్రత్తగా గమనిస్తూ వుండేది.

1940 జనవరి 26వ తారీకున ప్లూరెసీ బాగా ముదిరి కన్ను మూసింది. అప్పుడు మా నాన్న వయసు 30 సంవత్సరాలు. మా అమ్మ 26 ఏళ్లది. ఆ రోజుల్లో ఆంటీ బయాటిక్స్ లేవు. తెనాలిలో వున్న ఒకటిన్నర డాక్టర్లు ఆవిడను బతికించలేక పోయారు.

మా అమ్మ అంత్యక్రియలయాక నేను మా తాతయ్య, అమ్మమ్మా, మామయ్యలతో బెజవాడ రైలెక్కాను.

మా నాన్న మద్రాసు రైలెక్కాడు.

ఆంధ్రపత్రిక సంపాదకుడిగా మద్రాసులో ఉద్యోగం. అది గూడా ఎక్కువ రోజులు జరగలేదు. ఆ తర్వాత దారం తెగిన గాలిపటంలా అయింది నాన్న జీవితం. ఎన్నో ఉద్యోగాలు చేశాడు. ఎన్నో ఊర్లు తిరిగాడు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో బొంబాయిలో టాటావారు యుద్ధాకి సామగ్రి తయారు చెయ్యటానికి పరేల్‌లో ఒక ఫ్యాక్టరీ పెట్టారు. నాన్న దాంట్లో కొంతకాలం పనిచేశాడు. ఆ తర్వాత జయపూర్, సిమ్లా నగరాల్లో పనిచేశాడు. సిమ్లాలో బ్రిటిష్‌వారు పెట్టిన క్రియేటివ్ పబ్లిసిటీ యూనిట్‌లో ప్రసిద్ధ బ్రిటిష్ రచయిత ఎవిలిన్ వుడ్‌తో (తర్వాత 'సర్' అయ్యాడు) పనిచేశాడు.

దాదాపు 10, 11 ఏళ్లు పాటు నాన్న, నేనూ దూరం అయ్యాం. తెనాలి నుంచి నన్ను బెజవాడ తీసుకువెళ్లి మా మామయ్య రాజారావు బడిలో చేర్పించి, దాదాపు నన్ను 10 సంవత్సరాలు పోషించి పెద్ద వాణ్ణి చేశాడు.

నాన్న మద్రాసులో స్థిరపడిపోయాడు. నేను 1951లో చదువుపూర్తయ్యాక

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## కొడవటిగంటి రామచంద్ర రావు

# ఋణముక్తుడు

"ఏమిటండీ! మీరు చెప్పేది ని..జ..మే..నా..?!"

నెత్తిమీద పిడుగు పడ్డట్టుగా ఖంగారుగా అడిగింది శారద భర్తని...

సమాధానంగా ఆమె చేతిలో ఆరోజు న్యూస్ పేపర్ వుంచాడు చైతన్య.

ఆత్రంగా పేపరులోకి తొంగి చూసింది శారద...వార్త చదివి నిశ్చేష్టురాలైంది. నోట మాట రాలేదు. చైతన్య తండ్రి చనిపోయి నట్టు...ఆ రోజు నుంచీ పదవ రోజు కర్మ జరుపుతున్నట్టూ లోకానికి తెలియచేస్తూ పేపర్లో చైతన్య తమ్ముళ్ళు వేసిన అడ్వర్టైజ్ మెంట్ అది. చదివి భర్త వైపు చూసింది శారద.

పది రోజుల క్రితం చనిపోయిన తండ్రి మరణవార్త ఇలా పేపర్లో చేసి తెలుసుకున్నం దుకో, లేక తండ్రిని ఆఖరిసారి చూసుకోలేక పోయినందుకో, చైతన్య చూపు శూన్యంలో చిక్కుకుంది. అతనికి దుఃఖం రావట్లేదు ...అంతకు మించిన విషాదంలో వున్నాడు.

"ఊరుకోండి.....బాధపడకండి...!!!" భర్తని అనునయిస్తూ శారద మాట్లాడుతోందే కానీ ఆమెకి తెలుసు చైతన్యకి తండ్రి అంటే ఎంత ప్రేమో. బహుశా భగవంతుడి మీద కూడా అంత నమ్మకాన్నీ, విశ్వాసాన్నీ పెంచుకోలేదు చైతన్య. అమ్మనీ, నాన్ననీ విడిచి ఒక్కరోజు కూడా ఉండలేని చైతన్య గత ఇరవై సంవత్సరాలుగా వాళ్ళకి దూరంగా....ఒంటరిగా....బ్ర..తు..కు..తు..న్నా..డు!

పరిస్థితుల వలన.

"ఎప్పటికైనా అందరం కలుస్తామనే ఆశ వుండేది శారదా! కానీ ఇప్పుడది కూడా...."

– చాలాసేపటి తర్వాత మొదటిసారి నోరు విప్పాడు చైతన్య.

"మీరిలా బాధపడకండి! మీరే అలా అయితే ఇంక నేనూ....పిల్లలూ...!!!"

"అదికాదు శారదా! నాన్న బ్రతికున్న ప్పుడు అందరూ ఉండి కూడా ఒంటరివాడి నయ్యానే అని బాధపడేవాడిని. ఇంక నాన్న కూడా లేని నేను ఈ లోకంలో శాశ్వతంగా ఒంటరివాడినయ్యాను శారదా!"

కళ్ళవెంట కారే కన్నీటిని ఆపటానికి ఏ ప్రయత్నమూ చెయ్యలేదు చైతన్య. ఒక్క క్షణంలో ఇరవై ఏళ్ళు మీద పడ్డట్టు, దిగులుగా, నిస్సహాయుడైనట్టు భార్య వైపు చూశాడు. మరోపక్క శారద పరిస్థితీ అలాగే వుంది. మావగారంటే ఆమెకు చాలా గౌరవం. అభిమానం. కాపురానికి వచ్చిన వెంటనే పరిస్థితులన్నీ ఆకళింపుచుసుకున్న పెద్ద కోడలిగా ఆ ఇల్లు చక్కదిద్దుదామను కుంది. కానీ ఎంతో ఓర్పు, సహనం గల శారద కూడా ఆ ఇంట్లో పరిస్థితులకు తలవంచక తప్పలేదు. పెళ్ళై పదహారు రోజుల పండగైనా జరక్కముందే భర్తతో కలిసి శాశ్వతంగా ఆ ఇంటి గడప దాటింది. ఈ పాతికేళ్ళలో మావగారి విషయాలు అప్పుడప్పుడు తెలుస్తూ వుండేవి. ఒకే ఊరిలో వున్నా రాకపోకలు లేవు. ఎప్పుడైనా బజార్లో కనిపిస్తే పలకరించుకునేవాళ్ళంతే! ఆ క్షణాలు చాలా అపురూపంగా వుండేవి. కాలప్రవాహంలో చైతన్యకి ఉద్యోగరీత్యా వేరే వూరికి ట్రాన్స్‌ఫర్ కావటంతో పలకరింపుకి కూడా దూరమైపోయారు. కాలం అన్నింటినీ శాసించగలదు...బంధాలని కూడా...

చైతన్య తండ్రి రాఘవరావుది శ్రోత్రియ కుటుంబం. మరీ నిప్పులు కడిగే వంశం కాదు కానీ, ఈ ఆచారాలు, సంప్రదాయాలు వాటికి బాగా విలువనిచ్చేవారు. రాఘవరావు తాలూకా కచేరీలో గుమాస్తాగా పనిచేసే వాడు. జీతం తక్కువే అయినా అతని మనసు మాత్రం మహా దొడ్డది. ఎవరికైనా సహాయం చేయాలీ అంటే పరిగెత్తుకెళ్ళేవాడు. ఒకరోజు ఆఫీసు నుంచి ఇంటికి వస్తూంటే టౌను హాలు దగ్గర ఎవరిదో కారు ఆక్సిడెంట్‌కి గురయి, అందులో వాళ్ళందరూ చావు బ్రతుకుల్లో కొట్టుకుంటుంటే వాళ్ళందర్నీ హాస్పటల్‌లో చేర్చి, వాళ్ళకి రక్తం ఎక్కించాలీ అంటే, గ్రూపు సరిపోయిందికదా అని తన రక్తం ఇవ్వటమే కాక తన స్నేహితులని పిలిపించి రక్తదానం చేసి, తెల్లవార్లూ ఆసు పత్రిలోనే వుండి వాళ్ళు బ్రతికిబట్టకట్టారన్న నిజం డాక్టరు నోటి వెంట విని తెల్లవారి ఇంటికి వచ్చాడొకసారి.

జరిగినదంతా విని భార్య కాత్యాయని, "ఏమిటండీ ఇదంతా! వాళ్ళని ఆసుపత్రిలో చేరిస్తే సరిపోయేది! మిగిలింది డాక్టర్లు చూసుకునేవాళ్ళు కదా!" అంటే

"అదేంటి కాత్యాయనీ అలా అంటావు! రేపు అటువంటి పరిస్థితే మనకి ఎదురైతే ఇలాగే మాట్లాడగలవా! సాటి మనిషిని కనీసం మనిషిగా గుర్తించు కాత్యాయనీ! అప్పుడే నువ్వు నిత్యం కొలిచే దేముడు ఆనం దిస్తాడు" అన్నాడు రాఘవరావు.

ఆస్తికుడని చెప్పలేం కానీ, రాఘవరావు నాస్తికుడు మాత్రం కాదు. గుడికి వెళ్ళటం

తక్కువే అయినా, మనిషిలో దైవాన్ని చూడాలనేవాడు.

"ఎవరితో సమస్య వచ్చినా దాన్ని అవతలి వాళ్ళ దృష్టితో ఆలోచించు కాత్యాయనీ! అప్పుడది నీకు సమస్యగానే కనిపించదు" అనేవాడు.

అటువంటి భర్త దొరికిన ఏ ఇల్లాలికైనా గృహమే నిజమైన స్వర్గసీమ!!! అయితే భగవంతుడి లీలలు చిత్రంగానే వుంటాయి. రాఘవరావుకి పెళ్ళయి ఆరేళ్ళవుతున్నా సంతానం కలగలేదు. రాఘవరావు మానవ సేవ చేస్తుంటే అతని భార్య మాధవ సేవ చేసేది.

ఒక నడివేసవికాలం రాత్రి పది గంటలప్పుడు నిద్ర పోవటానికి ఆరుబయట పక్క సర్దుకుంటున్న రాఘవరావుకి, అక్కడికి ఫర్లాంగు దూరంలో వున్న రాములవారి గుళ్ళోనించి ఎవరిదో పసిబిడ్డ ఏడుపు వినిపించింది. పైన ఉత్తరీయమైనా లేదన్న ధ్యాస లేకుండా కట్టుకున్న పంచెతోటే వడి వడిగా గుడివైపు అడుగులేశాడు. దాదాపు పరుగెడుతున్నట్టుగా వెళ్ళిన రాఘవరావు గుళ్ళో దృశ్యం చూసి చలించిపోయాడు. అప్పుడే పుట్టిన పసిబిడ్డను ఎవరో పురిట్లోనే రాములవారి పాదాల ముందు వదిలి వెళ్ళిపోయారు. కారణం ఆ రాములవారికే ఎరుక!!! గర్భగుడికి ఎదురుగా వున్న నూరు కాళ్ళ మంటపంలో ఆ నడివేసవికాలపు వేడిని తట్టుకోలేక గుక్కపట్టి ఏడుస్తున్నాడా పసిబిడ్డ.

'నేను కూడా ఏం చెయ్యలేకపోతున్నా' అంటున్నట్టు మూసిన గర్భగుడి తలుపుల వెనుక నించి రాములవారి నిండైన విగ్రహం తదేకంగా ఆ పసికందుని చూస్తున్నట్టుంది.

ఆ దృశ్యం చూసి చలించి పోయిన రాఘవరావు ఒక్క క్షణం చుట్టుపక్కల చూశాడు. ఆ పసిబిడ్డ తాలూకు వాళ్ళెవరైనా కనిపిస్తారేమో నని. అతడి పిచ్చిగానీ ఎవరుంటారక్కడ? ఎవ్వరూ లేరు. గుడి మూసేసి కూడా చాలాసేపయినట్టుంది.




203

ముగింపు తేది : 10 - 12 - 2009

**పాఠకవర్యులారా!**

**కథాప్రహేళికలో కలం పెట్టండి!!**

1. 'కథాప్రహేళిక'లో ప్రకటింపబడే కథల మీద రెండు పేజీలకు మించని విశ్లేషణలు పంపాలి.
2. బహుమతి పొందిన రెండు విశ్లేషణలకు చెరొక నూటపదహారు రూపాయలు విలువచేసే కథాసంకలనాలను అందజేయడం జరుగుతుంది.

**కూపను జతచేయడం మరువకండి!**

స్వామివారి ముందు వెలుగుతున్న దీపం కూడా కొడిగడుతోంది. ఇంకేమీ ఆలోచించలేదు రాఘవరావు. వంగి రెండు చేతులతో ఆ బిడ్డని తీసుకుని ఓదార్పుగా గుండెలకి హత్తుకున్నాడు. ఏం జరిగిందో ఏమో పసిబిడ్డ ఏడుపు ఆపేశాడు. ఆ పసికందునలాగే హత్తుకుని వెనుతిరిగాడు. మొదటి మెట్టు దిగబోతూ ఏదో గుర్తొచ్చినవాడిలా వెనక్కి తిరిగి రాములవారికి నమస్కారం చేశాడు. గర్భగుడిలోంచి రాములవారు నిండుగా నవ్వుతున్నట్టనిపించింది.... తృప్తిగా వెనుతిరిగాడు రాఘవరావు!!!

వంటగది కడుక్కుని, భర్తతో ఆరుబయట కాసేపు కబుర్లు చెబుదామని వచ్చి, అక్కడ భర్త లేకపోవటం గమనించి, ఈ టైములో ఎటు వెళ్ళారో అని ఆలోచిస్తూ కూర్చున్న కాత్యాయని, చేతిలో పసిబిడ్డతో ప్రత్యక్షమైన భర్తని చూసి నివ్వెరపోయింది. జరిగిన విషయమంతా విని నోట మాట రాలేదు ఆమెకు.

"ఏం చేద్దామండీ?!!" చాలాసేపటి తర్వాత నోరు విప్పింది కాత్యాయని.

"పెంచుకుందాం కాత్యాయనీ" – స్థిరంగా పలికింది రాఘవరావు గొంతు.

"ఊళ్ళో అందరికీ తెలిస్తే తలెత్తుకోగలమా?!"

"ఏమవుతుంది కాత్యాయనీ....ఇందులో చెడుగా అనుకోవడానికేముందని??? నలుగురూ ఏమనుకుంటారోనని ఈ పసి గుడ్డును ఏమీ పట్టనట్టు మనం కూడా ఆ రాములవారి గుడి మెట్ల మీద వదిలెయ్యాలా? మనిషికి మనిషి ఆసరా కాలేని రోజు ఈ భూమ్మీద మనిషి మనుగడ ప్రశ్నార్థకమే అవుతుంది కాత్యాయనీ. ఎవరో ఏదో అనుకుంటారనే భయం నాకు లేదు. ఈ బిడ్డని మనం కన్నబిడ్డలాగా పెంచుకుంటున్నాం...అంతే" – స్థిరంగా పలికింది రాఘవరావు గొంతు.

భర్త చేతుల్లోంచి పసిబిడ్డను తీసుకుని గుండెలకి హత్తుకుని...పరవశంతో–

"చూశారా! నేను నమ్ముకున్న రాముడు మన కన్యాయం చెయ్యడండీ అని చెప్తే మీరెప్పుడైనా విన్నారా? ఎంత ముద్దొస్తున్నాడో బిడ్డ. ఆ తల్లికి మనసెలా ఒప్పిందో ఇలా పసిబిడ్డని గుళ్ళో వదిలేసి పోయేందుకు" అంటున్న కాత్యాయని మాటలక

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ముప్పవారి సూర్య సుబ్రహ్మణ్య శ్రీనివాస్

# తమసోమా జ్యోతిర్గమయ...

కథాపీఠం

*మంది రామ్ అనడానికి*
*మందిరం.*
*మందిరం కోసం*
*మంది రామ్ రామ్.*

**– వసుంధర**

అలవాటు ప్రకారం ఇంటి ముందర డ్రైవ్ వేలో పడి ఉన్న న్యూస్‌పేపర్ తీసుకుని లోపలికి వచ్చింది అరుంధతి. పేపర్‌లో ఫ్రంట్ పేజ్‌లో కనిపించిన ఫోటో, దాని గురించి వ్రాసిన మేటర్ అరుంధతిని ఆకట్టుకుని వెంటనే చదివేలా చేసింది.

'Community comes together to pray for child's health' అన్న హెడ్‌లైన్స్ క్రింద ఉన్న ఆ టెక్స్ట్ సారాంశం ఏమిటంటే–

లారా అనే పదేళ్ళ పిల్లకి ట్యూమర్ ఉందనీ, వెంటనే ఆపరేషన్ చేయాలనీ అన్నారు. ఆడుతూ పాడుతూ తిరిగే తమ పిల్లకి అకస్మాత్తుగా అలా ట్యూమర్ ఉందని వినేసరికి సరైన ఆర్థిక స్థోమత కూడా లేని లారా తలిదండ్రులు భగవంతుని ప్రార్థించడం తప్ప తామిక చేయగల్గిందేమీలేదని అనుకుని దగ్గరలో ఉన్న చర్చ్‌కి ఒక ఈ మెయిల్‌లో ప్రేయర్ రిక్వెస్ట్ పంపి సర్జరీకి డేట్ ఫిక్స్ చేసుకున్నారు. ఆ ఈమెయిల్‌కి బదులుగా చాలామంది లారాకి బెస్ట్ విషెస్ చెబుతూ గ్రీటింగ్ కార్డ్స్, గెట్‌వెల్ బెలూన్స్, ఆర్థిక సహాయంతో పాటు గిఫ్ట్స్, తప్పక నయమవుతుందన్న సానుభూతి వాక్యాలు పంపేరు. ఫిక్స్ చేసిన డేట్‌కి సర్జరీ చేసిన డాక్టర్లు ఒక బేస్ బాలంత మాస్‌ని బయటకి తీసి – ఇలా చాలా అరుదైనదనీ, ఇలాంటిది లక్షల్లో ఒకరికి జరుగుతుందనీ అన్నారు. ప్రమాదం తప్పినట్లేనని మూడు వారాల తర్వాత మళ్ళీ చెకప్‌కి రమ్మని లారాని డిస్చార్జ్ చేస్తూ నెక్స్ట్ ఎపాయింట్‌మెంట్‌కి డేట్ ఫిక్స్ చేసారు. కానీ లారా తలిదండ్రులు మాత్రం తమ పిల్ల అందరి ప్రార్థనలవల్లే బ్రతికిందనీ, అంతమంది ప్రేయర్స్ తమ పిల్ల వెనక ఉన్నాక తమ పిల్లకి ఇంక ఎటువంటి ప్రమాదమూ జరగదని విశ్వసిస్తున్నారు. సర్జరీ అయిన పది రోజులకే ఎంతో చలాకీగా స్కూల్‌కి వచ్చిన లారాకి స్కూల్‌లో మొత్తం స్టాఫ్, స్టూడెంట్స్ కలిసి 'welcome Lara, we miss you' అన్న సైన్‌బోర్డ్‌తో చేతులు చాపి స్వాగతం చెప్పి హగ్ చేసుకున్నారు.

ఫొటోలో తలిదండ్రుల మధ్య లారా నవ్వుతోంటే చుట్టూ బెలూన్స్..... పువ్వులూ..... బొమ్మలూ..... గిఫ్ట్ పేకట్స్ ఉన్నాయి.

ఆ వార్త చదివిన అరుంధతికి కళ్ళల్లో అప్రయత్నంగా నీళ్ళు తిరిగేయి. ఇది సంతోషమా? బాధా? ఎంతో వైవిధ్యంతో కూడి ఉన్న ఈ అమెరికాలో నివసించే మనుష్యులలో మతం మీదా, మానవత్వం మీదా ఎంత విశ్వాసం? ముక్కూ, మొహం తెలియని పిల్ల కోసం ఒక సింపిల్ ఈమెయిల్ చర్చ్‌కి పంపితే ఎందరి ప్రార్థనలు? మరెందరి శుభాకాంక్షలు? ఆర్థిక సహాయంతో పాటు ఎంతటి సపోర్ట్?!

సనాతన ధర్మాలకీ, వేదాలకీ పుట్టినిల్లైన మన భారతదేశంలో ఇలాంటి ఈమెయిల్స్, గ్రీటింగ్స్ రావాలంటే అవతలి మనిషి ఒక ప్రముఖ సినిమా స్టార్ అయినా, బడా రాజకీయ నాయకుడైనా, పేరున్న క్రికెట్ ఆటగాడైనా అయి ఉండాలి. చిరంజీవికి చీమ కుట్టినా, నాగార్జున మీద నల్లి పాకినా, మహేష్‌బాబు మంచులో షూటింగ్‌చేసి మంచాన పడినా అభిమాన సంఘాలు తల్లడిల్లి పోతాయి. ఢిల్లీలో హైకమాండ్‌కి ఏమాత్రం హెచ్చుతగ్గులు చేసినా పరామర్శించటానికి రాజకీయ నాయకులు లైన్లో క్యూ కడతారు. ఇంక వరల్డ్ కప్ కెళ్తున్న క్రికెటర్స్ అందరికీ వేలకొద్దీ ఎస్ఎంఎస్‌లూ, బెస్ట్ విషెస్‌తో పాటు పూజలూ, యజ్ఞాలూ, యాగాలూ చేసి వీరతిలకాలు దిద్దీ పూలమాలలు వేసి, మంగళహారతులిచ్చి, జనాల హడావిడితోపాటు అటు ప్రెస్, మీడియా చేసిన గగ్గోలు అంతా ఇంతా కాదు. వరల్డ్‌కప్‌లో వచ్చిన రిజల్ట్ అందరికీ తెలిసిందే. వీటి అన్నింటికీ ఎంత ఖర్చు అయి ఉంటుంది? అభిమానం, ఆరాధన ఉండడం తప్పని కాదు కానీ అదే మోటివేషన్ అన్ని విషయాలలో ఉంటే ఎంత బాగుంటుంది?

ఇక మతపరంగా తీసుకుంటే ఫేక్ బాబాల చుట్టూ తిరిగే జనాలు కొన్ని వేల చరిత్రగల కంచి కామకోటి పీఠాధిపతిని

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**లత కందికొండ**

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: రు. 270 మాత్రమే!
(రు. 30 ఆదా!)
24 సంచికలకు :: రు. 510 మాత్రమే!
(రు. 90 ఆదా!)
36 సంచికలకు :: రు. 765 మాత్రమే!
(రు. 135 ఆదా!)
48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!
(రు. 225 ఆదా!)
100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!
(రు. 400 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు:**

సర్‌ఫేస్ మెయిల్ ద్వారా
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

ఎయిర్ మెయిల్ ద్వారా
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :...........................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
..............................................................................
...........................................................................................
...........................................................................................
...........................................................................................

ఫోన్ నెం. : పిన్ [ ][ ][ ][ ][ ][ ]

Sub. Code No. [ ][ ][ ][ ]

Amount Rs...................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs.**50/-** (for amounts upto Rs.1000/-) and Rs.**65/-** (for amounts above Rs.1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

ఇంటింటిపత్రిక

203

1-9-286/2/P,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : ...............................................................


Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.

వాహిని బుక్ ట్రస్ట్




కవనశర్మగారి వ్యక్తిగత, వృత్తిగత, ప్రవృత్తిగత విశేషాలు
సైజు : 1/8 డెమీ : పేజీలు : 32 : వెల : అమూల్యం!
(కవనశర్మగారి పుస్తకాలు 'వాహిని' ద్వారా తెప్పించుకుంటే ఇది ఉచితం!)




మూడు తరాల జీవితాల్ని కాచివడబోసిన
హాస్యభరిత రచనాతోరణం!
సైజు : 1/8 డెమీ : పేజీలు : 225 : వెల : రు.150/-




వివిధ విషయాల మీద హాస్యభరిత ఇకిలింపుల చిరుజల్లులు
సైజు : 1/8 డెమీ : పేజీలు : 94 : వెల : రు. 50/-




యువతీయువకుల జీవితాల్లోని ముఖ్యమైన
మూడు దశలను సమ్మోహనంగా చిత్రించిన కథలు!
సైజు : 1/8 డెమీ : పేజీలు : 320 : వెల : రు.150/-